# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 18 | పేజీలు: 5 | వెల: రూ.4/- | శనివారం 6 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనిత రెడ్డి


## గణేశ్ నిమజ్జనంలో అపశృతి

### ట్రాక్టర్‌ను ఢీకొన్న డిసిఎం..ఇద్దరు మృతి

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5 (నమస్తే ఉదయం)

జాతీయ రహదారిపై ముందుగా వెళ్తున్న ట్రాక్టర్‌ను డీసీఎం బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా నాచపల్లి గ్రామానికి చెందిన 11 మంది గురువారం అర్ధరాత్రి దాటాక జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం బీచుపల్లి వద్ద ఉన్న కృష్ణా నదిలో వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. తిరుగు ప్రయాణంలో ట్రాక్టర్‌పై గ్రామానికి బయలుదేరారు. ఈక్రమంలో వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ శివారులో డీసీఎం వాహనం వెనక వైపు నుంచి ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టింది. ట్రాక్టర్ ఇంజిన్‌పై డ్రైవర్ పక్కన కూర్చున్న మండ్ల శంకర్ (21) , గుప్తా సాయి తేజ (23) అక్కడికక్కడే మృతి చెందారు. విష్ణు, అబ్దుల్లాకు తీవ్ర గాయాలయ్యాయి.

## ప్రపంచ దేశాలతో విద్యలో

# తెలంగాణ పోటీ పడాలి



### తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి
### ఎన్నో సంస్కరణలు తీసుకుని రావాలి
### కేజ్రీవాల్ సంస్కరణ వల్లనే మూడోమారు సిఎం అయ్యారు
### తానాఉ అలాగే కావాలని కోరుకుంటున్నా
### గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారు
### గురుపూజోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (నమస్తే ఉదయం)

తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని,రావాల్సిన అసవరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని అన్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ- మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో

..మిగతా 2లో



## జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్‌లను

# తీసుకు రాలేం

### ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం
### కేంద్ర అర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (నమస్తే ఉదయం)

మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు.తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు- తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు. సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి

..మిగతా 2లో

# నిమజ్జనం కోసం అర్ధరాత్రి వరకు మెట్రో

### మధ్యాహ్నం కల్లా ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (నమస్తే ఉదయం)

గణేశ్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో శుభవార్త చెప్పింది. అన్ని మెట్రో స్టేషన్ల నుంచి శనివారం ఉదయం 6 నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలిపింది. దీంతో నిమజ్జనాన్ని చూసేందుకు నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు మేలు కలగనుంది. ఇదిలావుంటే మధ్యాహ్నం ఒంటి గంట లోపు ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనం పూర్తవుతుందని హైదరాబాద్ సీపీ సివి ఆనంద్ వెల్లడించారు. గణేశ్ ఉత్సవాలకు సంబంధించి గత 20 రోజులుగా వివిధ ప్రభుత్వ శాఖలతో కలిసి సమావేశాలు ఏర్పాటు- చేశామని హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. వినాయక నిమజ్జనాలకు సంబంధించి చెరువులను అన్నింటినీ పరిశీలించినట్లు- చెప్పారు. రేపటి నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు- పూర్తి చేసినట్లు- వివరించారు.ట్యాంక్ బండ్, హుస్సేన్ సాగర్, ఎన్టీఆర్ ఘాట్ వద్ద 40 క్రేన్లు ఏర్పాటు- చేశాం. పోలీసుల సూచనలు మేరకు మండపాల నుంచి వెళ్లాలి. వాహనాలు, విగ్రహాలు ఎత్తు ఎక్కువగా ఉంటే పోలీసుల అనుమతితో నిమజ్జనానికి తీసుకెళ్లాలి. హైదరాబాద్‌లో ప్రతి ఏరియాపై మ్యాప్ వేసుకొని రూట్స్ డిసైడ్ చేశాం. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు అనుసరించాలి. రోడ్లపై డైవర్షన్ ఉన్న చోట్ల బారికేడ్లు ఏర్పాటు- చేశాం. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట లోపు ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనం

..మిగతా 2లో







## భారత్, రష్యాలను

# చైనాకు కోల్పోయాం

### ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
### ట్రూత్ సోషల్ లో ట్రంప్ ఆసక్తికర పోస్ట్
### ఇండియా, రష్యా, చైనాలు సుదీర్ఘకాలం వర్ధిల్లాలని వ్యంగ్యం
### మూడు దేశాల అధినేతల ఫొటోను షేర్ చేసిన ట్రంప్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (నమస్తే ఉదయం)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్, రష్యాలను అమెరికా పూర్తిగా కోల్పోయిందని, ఆ దేశాలు ఇప్పుడు 'చీకటి చైనా'కు దగ్గరయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్

..మిగతా 2లో

# శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం

### బస్సులోయలో పడి 15 మంది దుర్మరణం



కొలంబో, సెప్టెంబర్ 5 (నమస్తే ఉదయం)

శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దాదాపు 30 మంది ప్రయాణీకులతో వెళుతున్న బస్సు కొండపై నుంచి లోయలోకి పడిపోయింది. ఈ ప్రమాదం వల్ల 15 మంది ప్రయాణీకులు మృతి చెందారు. 16 మంది గాయాలపాలయ్యారని శుక్రవారం పోలీసు అధికారి తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి స్థానికి పోలీసు అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. 'కొలంబోకి తూర్పున 280 కిలోమీటర్ల దూరంలో వెల్లవాయ పట్టణానికి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. గురువారం రాత్రి ప్రయాణీకులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోయలోకి పడిపోవడం వల్ల అక్కడిక్కడే 15 మంది ప్రయాణీకులు మృతి చెందారు. ఐదుగురు చిన్నారులతో సహా 16 మంది గాయాలపాలయ్యారని

..మిగతా 2లో

## ఛత్తీస్‌ఘడ్‌లో

# మరో ఎన్‌కౌంటర్

### నలుగురు మావోల దుర్మరణం



2

# ఎమ్మెల్యేలు కోరుకుంటే మళ్లీ రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి: టీపీసీసీ చీఫ్

### వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలకు వెళతామన్న మహేశ్ కుమార్ గౌడ్
### మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళుతున్నామన్న టీపీసీసీ చీఫ్
### సీబీఐలో కొంత లొసుగులు ఉన్న మాట వాస్తవమేనని వ్యాఖ్య



హైదరాబాద్, సెప్టెంబర్ 5 (నమస్తే ఉదయం)

వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే ముందుకు సాగుతామని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన పేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు,

..మిగతా 2లో



గౌడ సంఘం నూతన కార్యవర్గ్యం ప్రతినిధులను సన్మానిస్తున్న సభ్యులు

## కొత్తకోట మున్సిపాలిటీ గౌడ సంఘం అధ్యక్షులుగా గండు వెంకటన్న గౌడ్

కొత్తకోట, సెప్టెంబర్ 5 (నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణం గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. శుక్రవారం కొత్తకోట పట్టణ కేంద్రంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో పట్టణ గౌడ సంఘం కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షులు గా గండు వెంకటన్న గౌడ్, గౌరవ అధ్యక్షులుగా ఎం జనార్దన్ గౌడ్, జి తిరుపతయ్య గౌడ్. ఉపాధ్యక్షులుగా ఆవుల రాఘవేంద్ర గౌడ్, బి కృష్ణయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గండు రవీందర్ గౌడ్ , సెక్రటరీగా ఎం నరేష్ గౌడ్ జాయింట్ సెక్రటరీగా గూరకొండ రఘుగౌడు, కోశాధికారిగా రాచాల హరికృష్ణ గౌడ్, ప్రచార కార్యదర్శిగా అక్కల రఘునాథ్ గౌడు, కార్యదర్శులుగా దేవి గౌడు, జి వెంకటేష్ గౌడ్, చిన్న నారాయణ గౌడ్, శివ శంకర్ గౌడ్, సుక్క నరేష్ గౌడ్ లను ఎన్నుకున్నారు.కొత్తకోట పట్టణ నూతన గౌడ సంఘం కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన గుండు వెంకటన్న గౌడ్, కొత్తకోట పట్టణ గౌడ సంఘం అభివృద్ధి కొరకై తన వంతుగా కృషి చేస్తానని, గౌడ సంఘ కమిటీ హాల్ కొరకు కృషి చేస్తానని మరియు గోడ కులస్తుల ఐక్యత కోసం కృషి చేస్తానన్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను గౌడ కులస్తులు అందరూ ఘనంగా సన్మానించారు.



## పబ్బ నరేందర్ గౌడ్ త్వరగా కోలుకోవాలి

కొత్తకోట, సెప్టెంబర్ 5(నమస్తే ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ చెందిన రాష్ట్ర ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ పబ్బ నరేందర్ గౌడ్ భగవంతుడి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుకున్నారు. ఇటీవల అస్వస్థతకు గురైన పబ్బ నరేందర్ గౌడ్ ను పరామర్శించిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు ఎన్ జే బోయజ్,పి కృష్ణారెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జె మీషేక్, వెంకటేశ్వర్ రెడ్డి, జె.సుభాష్, భాస్కర్, తదితరులు పరామర్శించారు

## జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్‌లను తీసుకు రాలేం

మొదటి పేజీ తరువాయి...

చెప్పులకు ఒకే పన్ను రేటు- విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు- కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్

### నలుగురు మావోల దుర్మరణం

ఛత్తీస్‌గఢ్, సెప్టెంబర్ 5 (నమస్తే ఉదయం)

నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయి మృతి చెందారు. కాగా, ఈ ఘటన శుక్రవారంఉదయం దంతెవాడ- బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. దంతెవాడ- బీజాపూర్ సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలపై పోలీసులకు సమాచారం అందడంతో ప్రత్యేక దళాలు కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో రెండు వర్గాలు ఎదురుపడ్డాయి. దీంతో ఇరువైపులా కాల్పులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయి మరణించారు. సంఘటనా స్థలంలో ఆయుధాలు, బుల్లెట్లు-, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు భద్రతా దళాలు. ఈ ఎన్‌కౌంటర్ తర్వాత అక్కడ భద్రతను మరింత కట్టు-దిట్టం చేశారు. కాగా, మృతిచెందిన మావోయిస్టుల గుర్తింపు పనులు కొనసాగుతున్నాయి.

## శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. డ్రైవర్ బస్సును అతివేగంతో నడపడంతో అదుపుతప్పి మరొక వాహనాన్ని ఢీకొనడంతో కొండపై నుండి బోల్తాపడి లోయలోకి పడిందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని చెప్పారు. లోయలో పడిన బస్సు పూర్తిగా ధ్వంసమైనట్లు స్థానిక మీడియా వెల్డించింది.



## ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలి

మొదటి పేజీ తరువాయి...



నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ- పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మూడో సారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు- సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు- చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కేజీ టు- పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్భంద విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను ప్రరిష్కరించాలనే ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీ-లు పెట్టు-కొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు.గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీ-చర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటు-న్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటికి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారని రేవంత్ తెలిపారు. చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీ-చర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీ-చర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీ-చర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా అని రేవంత్‌రెడ్డి అన్నారు.చాలా మంది ముఖ్యమంత్రులు ఫైనాన్స్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను తమ దగ్గర పెట్టు-కుంటారు. కానీ తాను విద్యాశాఖను తన దగ్గర పెట్టు-కున్నట్లు- తెలిపారు. అత్యంత వివాదాస్పద శాఖ విద్యా శాఖ.. అది తనకు వద్దని పలువురు చెప్పారు... కానీ వివాదాస్పదం సంగతి చూద్దామనే తన దగ్గర పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దానిని తాను పర్యవేక్షిస్తున్నట్లు- చెప్పారు. కొంత మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా... ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు- స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో గురుపూజోత్సవం జరిగిందా.. ఆ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి వచ్చారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ లాంటి టీ-చర్‌లు చెప్పిన చదువు నేర్చుకునే ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీ-చర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అందుకే ప్రతి ఏడాది రూ.130 కోట్ల సీఎస్ఆర్ నిధులు పాఠశాలలో క్లీనింగ్‌కు కేటాయించినట్లు- పేర్కొన్నారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవడం తనకు బాధ కలిగిందని సీఎం అన్నారు. ఇకపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని.. అప్పుడప్పుడు తాను కూడా వచ్చి మీతో, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని సీఎం అన్నారు.



## నిమజ్జనం కోసం అర్ధరాత్రి వరకు మెట్రో

మొదటి పేజీ తరువాయి...

పూర్తి చేస్తాం. మండప నిర్వాహకులు తొందరగా బయలుదేరి రావాలి. 29 వేల మందితో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నాం. శనివారం సుమారు 50వేల విగ్రహాల నిమజ్జనాలు జరుగుతాయని సీవీ ఆనంద్ తెలిపారు. నివారం హైదరాబాద్‌లో జరిగే గణేశ్ నిమజ్జనాలకు ఏర్పాట్లు- పూర్తి చేసినట్లు- భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ తెలిపారు. 34 ప్రధాన చెరువులు, 64 ప్రాంతాల్లో నిమజ్జన ఏర్పాట్లు- చేసినట్లు- చెప్పారు. 40లక్షల మంది భక్తులు పాల్గొని శోభాయాత్ర తిలకిస్తారని వెల్లడించారు. అన్న ప్రసాదాలు, తాగునీటి వసతి, మెడికల్ క్యాంపులు ఏర్పాటు- చేసినట్లు- వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. పోలీసుల సహకారంతో పని చేస్తామని తెలిపారు.

## ఎమ్మెల్యేలు కోరుకుంటే మళ్లీ రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి: టీపీసీసీ చీఫ్

మొదటి పేజీ తరువాయి...

ఎమ్మెల్సీలను కలుపుకొని వెళుతున్నామని తెలిపారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, క్రమశిక్షణ విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసులో సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా జరగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సీబీఐలో కొన్ని లోపాలున్న మాట వాస్తవమేనని ఆయన అన్నారు.



## భారత్, రష్యాలను చైనాకు కోల్పోయాం

మొదటి పేజీ తరువాయి...

'ట్రూత్ సోషల్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. "మనం భారత్, రష్యాలను చీకటి చైనాకు కోల్పోయినట్టు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలు కలిసికట్టుగా సుదీర్ఘకాలం వర్ధిల్లాలని కోరుకుంటున్నా" అంటూ ట్రంప్ తన పోస్ట్‌లో వ్యంగ్యంగా రాసుకొచ్చారు.

ఈ వారం ప్రారంభంలో చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) సదస్సు నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆతిథ్యం ఇచ్చారు. ఈ ముగ్గురు నేతలు ఇంధనం, భద్రత వంటి పలు కీలక రంగాల్లో సహకారంపై చర్చించారు. ఉక్రెయిన్ యుద్ధం, అంతర్జాతీయ వాణిజ్యం వంటి అంశాల్లో ఈ మూడు దేశాలు అమెరికాతో విభేదిస్తున్న విషయం తెలిసిందే.

ఢిల్లీ, మాస్కో, బీజింగ్‌ల మధ్య బలపడుతున్న బంధాన్ని ట్రంప్ ఇంత బహిరంగంగా అంగీకరించడం ఇదే తొలిసారి. దశాబ్దాలుగా చైనా ప్రభావాన్ని అడ్డుకోవడానికి భారత్‌ను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా అమెరికా చూస్తోంది. రిపబ్లికన్లు, డెమొక్రాట్లు అనే తేడా లేకుండా అన్ని అమెరికా ప్రభుత్వాలు న్యూఢిల్లీతో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చాయి. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత ఆయన నిర్ణయాలతో పరిస్థితి సమూలంగా మారిపోయింది. సుంకాల మీద సుంకాలు విధిస్తుండడంతో ఇరుదేశాల మధ్య ఎడం పెరిగిపోయింది.

# ఆనాడు దేవాదుల దేవతలకే సాధ్యం కాదు అన్నారు

**ఈనాడు దేవాదుల లేకపోతే జనగామ ప్రాంతం ఎడారిగా మారేది**

**గత ప్రభుత్వం దేవాదులను పట్టించు కోలేదు**

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదల**

**రైతులు నీటిని సద్వినియోగం చేసుకోవాలి**

**కల్వకుంట్ల కుటుంబంలో కల్లోలానికి కాళేశ్వరమే కారణం**

**అక్రమ ఆస్తుల పంపకాల్లో తేడాల వల్లే పంచాయతీ**



నవాబ్ పేట రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేస్తున్న ప్రభుత్వ విప్ బిర్ల, ఎంపీ చామల, ఎమ్మెల్యే కడియం, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తదితరులు

జనగామ, సెప్టెంబర్ 05 (నమస్తే ఉదయం): తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలసీ అని, అందుకు దేవాదుల సరిగ్గా సరిపోయిందని, దేవాదుల 3వ దశ 6వ ప్యాకేజీ సవరించిన అంచనాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం జిల్లాలోని లింగాల ఘనపురం మండలం నవాబుపేట రిజర్వాయర్ నుండి నీటి విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల్ల కిరణ్ కుమార్ , పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి రిజర్వాయర్ గేట్ వాల్ ఓపెన్ చేసి నీటిని విడుదల చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్యాకేజీ 6 పనులకు 1015 కోట్ల నిధుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు, ఈ ప్యాకేజి 6పనులు పూర్తి చేస్తే 4నియోజకవర్గాల్లో 78వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. మొట్ట మొదటి సారి లింగాల ఘనపూర్ మండలంలో కాలువల ద్వారా సాగు నీరు అందించడం జరుగుతుందని నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారా 3 మండలాలలో 43 వేల ఎకరాలకు సాగు నీరు సరఫరా చేస్తామన్నారు. లింగాల ఘనపూర్, దేవరుప్పుల, గుండాల మండలాలకు ఒక్క పంటకు కాదు రెండు పంటలకు సాగు నీరు అందిస్తామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ పాలసీ అని అందులో భాగంగానే దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..... కల్వకుంట్ల కుటుంబంలో కల్లోలనికి కాళేశ్వరం ద్వారా సంపాదించిన వేల కోట్లు, ధరణి ద్వారా సంపాదించిన వందల ఎకరాల అక్రమ ఆస్తుల పంపకాల పంచాయతీనే కారణమని అన్నారు. గత ప్రభుత్వం దేవాదులను పట్టించుకోలేదని, ఎంత సేపు కాళేశ్వరం మీద వేల కోట్లు కూడబెట్టుకోవాలనే చూసారు తప్పితే ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలనీ ఆలోచించలేదని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ వనరులను దోచుకున్నారని, అలా అక్రమంగా దోచుకున్న సొమ్ము వల్లే ఈనాడు కల్వకుంట్ల కుటుంబంలో ఇలాంటి పరిస్థితి నెలకొందని అన్నారు. లింగాల ఘనపూర్ మండలంలో మొట్ట మొదటి సారి కాలువలలో నీళ్లు పారడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు ఉన్న ప్రధాన కాలువ చెట్లతో, పూడికతో నిండి ఉండేదని అందువల్ల నవాబ్ పేట వరకు నీరు వచ్చేది కాదని తెలిపారు. ఘనపూర్ నవాబ్ పేట ప్రధాన కాలువను మరమ్మత్తు చేసి సిసి లైనింగ్ వేసేందుకు 148కోట్లు మంజూరు తీసుకువచ్చి పనులు చేయించడం ద్వారానే నేడు నవాబ్ పేట నిండు కుండలా మారిందని తెలిపారు. 3నియోజకవర్గాలలోని లింగాల ఘనపూర్, దేవరుప్పుల, గుండాల మండలాలలో 43వేల ఎకరాలకు ఈ నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారానే సాగు అందుతుందని తెలిపారు. ఈ మూడు మండలాల రైతులకు ఒక్క పంటకు కాదు రెండు పంటలకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అందుకు ప్రణాళిక ప్రకారం నీటి విడుదల చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదల ఉంటుందని, ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో వచ్చే నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏతైన ప్రాంతానికి సాగు నీరు అందించేందుకు 2003లో నీటి పారుదల శాఖ మంత్రి గా దేవాదుల మొదటి దశ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఆనాడు దేవాదుల ను దేవతలకే సాధ్యం కాదని విమర్శించారని తెలిపారు. ఈనాడు దేవాదుల లేకపోతే జనగామ ప్రాంతం ఎడారిగా మారేదని వివరించారు. 2నుండి 3వేల కోట్లు ఖర్చు చేస్తే దేవాదుల ద్వారా 6లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందని అన్నారు. గత ప్రభుత్వం దేవాదులను నిర్లక్ష్యం చేసిందని కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఈ పాలసీకి దేవాదుల సరిగ్గా సరిపోయిందని తెలిపారు. అందులో భాగంగానే దేవాదుల పెండింగ్ పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. తాజాగా దేవాదుల 3వ దశ ప్యాకేజీ 6 సవరించిన అంచనాలతో పాటు 1015కోట్ల నిధుల విడుదలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఈ పనులను కూడా ఏడాదిలో పూర్తి చేసి 4నియోజకవర్గాల్లోని 68వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, దేవాదుల చీఫ్ ఇంజనీర్ సుధీర్, ఈఈ, ఆర్డివో, తహసీల్దార్, ఎంపిడివో, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్

## సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్

జనగామ, సెప్టెంబర్ 05(నమస్తే ఉదయం): నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎన్ఏఎస్) భారత విద్యా మంత్రిత్వ శాఖచే నిర్వహించబడే ఒక పెద్ద-స్థాయి సర్వే, ఇది 3, 5, 8, 10వ తరగతులలోని విద్యార్థుల అభ్యాస స్థాయిలను జాతీయ స్థాయిలో అంచనా వేస్తుంది. ఈ జాతీయ సాధన సర్వే విద్యార్థుల అభ్యాస లోపాలను గుర్తించి, విద్యా విధానాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఈ సర్వే లో దేశ వ్యాప్తంగా. తెలుగు రాష్ట్రాల నుండి ఒక్క జనగామ జిల్లా నే టాప్ 50 లో చోటు సంపాదించుకునేలా దిశా నిర్దేశం చేసినందుకు గాను శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా... హైదరాబాదులోని శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , అదనపు కలెక్టర్, డి. ఈ. ఓ పింకేష్ కుమార్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ... ఈ అవార్డు రావడం వెనుక ప్రతీ ఉపాధ్యాయుల, విద్యార్థినీ విద్యార్థుల కృషి అలాగే వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉందని తెలిపారు. మున్ముందు విద్యారంగంలో జనగామ జిల్లా మరిన్ని అంశాలలో ఉన్నత స్థానాల్లో నిలబడేలా అందరూ సహకరించాలన్నారు.




## భూ వివాదంలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసు విచారణ చేపట్టిన జనగామ ఏసిపి చేతన్ కుమార్

జనగామ, సెప్టెంబర్ 05 (నమస్తే ఉదయం) : జనగామ టౌన్ నెహ్రూ పార్క్ ఏరియా లోని 400 సర్వే నెంబర్ భూమి లో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్లాటు యజమాని ఇల్లు కట్టుకుంటున్న సందర్భంలో ఆ ఇల్లు నిర్మాణం చేస్తున్న మాదిగ కులానికి చెందిన మేస్త్రి అయిన గడ్డం యాదగిరిని అకారణంగా కులం పేరుతో దూషించిన కూకట్ల మల్లయ్య తండ్రి నరసయ్య, దోసపాటి శేఖర్ తండ్రి భాస్కర్, ధర్మ కృష్ణారెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి మరియు కొంత మంది పై ఇటీవల జనగామ పోలీస్ స్టేషన్ లో ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం బాధితుడు గడ్డం యాదగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. ఈ విషయమై శుక్రవారం జనగామ ఏసిపి చేతన్ కుమార్ ఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపి చేతన్ కుమార్ బాధితులతో అలాగే అక్కడ ఉన్న సాక్షులతో మాట్లాడి జరిగిన సంఘటన విషయాల గురించి విచారణ చేశారు. ఈ విషయమై చట్ట ప్రకారము చర్యలు తీసుకుని బాధితునికి న్యాయం చేస్తామని బాధితుడు గడ్డం యదగిరికి ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమములో జనగామ స్థానిక ఎస్ఐ రాజేష్, కెవిపిఎస్ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు సుంచు విజేందర్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి, గొర్రెలు మేకల పెంపకం నాయకులు మంగ శ్రీనివాస్, మరియు ఏసీపి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి ప్రధాని నరేంద్ర మోడీ

**బీజేపీ కేటిదొడ్డి మండలాధ్యక్షుడు శ్రీపాదరెడి**




కేటిదొడ్డి, సెప్టెంబర్ 5(నమస్తే ఉదయం) దేశ ప్రధాని నరేంద్ర మోడీ దీపావళి కానుకగా జీఎస్టీ 28% నుంచి 18%కి తగ్గిస్తానని ప్రకటించడం పేదలపై తన చిత్తశుద్ధిని చూపించిందని బీజేపీ పార్టీ కేటిదొడ్డి మండలాధ్యక్షుడు శ్రీపాదరెడి తెలిపారు. శుక్రవారం కేటిదొడ్డి మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. దసరా, దీపావళి కానుకగా దేశ ప్రజలకు జిఎస్టి తగ్గించి కానుకగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అనిమిరెడ్డి, బీమీ రెడ్డి, జయన్న, వచనాయక్, కొండన్న, ముని, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ పథకం నిధులతో నిర్మిస్తున్న ఇంటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు పరితగతిన అందజేయండి: ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట(మదనాపురం) రాష్ట్ర ప్రభుత్వం గృహ వసతిలేని పేదలకు ఇంటిని నిర్మించి అందించాలని లక్ష్యంతో ఇందిరమ్మ పథకం అమలు చేస్తుందని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మదనాపురం మండలం లోని అజ్జకోల్లు గ్రామంలో ఎమ్మెల్యే జియంఆర్ విస్తృతంగా పర్యటించి గ్రామంలో నిర్మాణాలకులు సాగుతున్న బజార్ పద్మ, గొల్ల పార్వతమ్మ, జయమ్మ, రేణుక, గోవిందమ్మ ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొని, అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అజ్జకొల్లు గ్రామంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించలేదని, ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని గత ప్రభుత్వ తీరును గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే 40 ఇండ్లు మంజూరు చేసామని బేస్మెంట్ వరకు ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన ఎనిమిది మంది అకౌంట్లో 1,00,000 లక్ష రూపాయల డబ్బులు జమ చేశామని తెలిపారు.గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పులు చేసిన, చేసిన అప్పులకు మిత్తిలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. అందులో భాగంగా ఇప్పటికే రెండు లక్షల రుణమాఫీ, ఉచిత బస్సు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే సిలిండర్ తో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇస్తున్నామని మిగతా హామీలు త్వరలో నెరవేరుస్తామని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని వినాయక మండపాలను సందర్శించి, భగవంతుని దర్శించుకుని ఎమ్మెల్యే జియంఆర్ ప్రత్యేక పూజలు చేశారు.





## బావి భారతావనికి ఉపాధ్యాయులే రూపకర్తలు

**ఎస్ ఎఫ్ డి రాష్ట్ర ప్రముఖ్ స్వామి పోతరాజు**

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5(నమస్తే ఉదయం) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గద్వాల శాఖ ఆధ్వర్యంలో సమీకృత వసతి గృహంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ ఎఫ్ డి తెలంగాణ రాష్ట్ర ప్రముఖ్ స్వామి పోతరాజు మాట్లాడుతూ... "ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఏబీవీపీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తుంది. తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని ఆచార్యుడు సర్వేపల్లి రాధాకృష్ణ చాటి చెప్పారన్నారు. నిజానికి బావి భారతావనికి ఉపాధ్యాయులే రూపకర్తలు. వివిధ రంగాల్లో దేశాన్ని ముందుకు తీసుకెళ్తూ నాయకులను తయారు చేయడమే కాకుండా, విద్యార్థుల జీవితాలను సరైన మార్గంలో నడిపించేవారు గురువులే" అని అన్నారు.కార్యక్రమంలో సమీకృత వసతి గృహ సంక్షేమ అధికారులు శ్రీనివాసులు, రామకృష్ణ , ఎస్ ఎఫ్ డి జిల్లా కన్వీనర్ నరేష్, నగర ఉపాధ్యక్షులు నరేష్, ఎం ఏ ఎల్ డి అధ్యక్షులు రఘువంశీ, కార్యాలయ కార్యదర్శి సాయి హర్ష, కార్యకర్త పాండు , వసతి గృహ విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





విగ్నేశ్వరుడుని దర్శించుకున్న మాజీ జెడ్ పి టి సి పొగాకు విశ్వేశ్వర్

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల సుభిక్షంగా ఉండాలి

**మాజీ జెడ్ పి టి సి పొగాకు విశ్వేశ్వర్**

కొత్తకోట, సెప్టెంబర్ 5 (నమస్తే ఉదయం) కొత్తకోట మున్సిపల్ పరిధిలో ని 1,2,3,4,వార్డ్ లో గల వినాయక మంటపాల దగ్గర నిరహించిన అన్న దాన కార్యక్రమం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన మాజి జడ్పీటీసీ సభ్యులు పొగాకు విశ్వేశ్వర్ , వనపర్తి జిల్లా మాజి జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ , కొత్తకోట మాజి మున్సిపల్ చైర్మన్ సుకేషిని విశ్వేశ్వర్ , 2,వార్డ్ మాజీ కౌన్సిలర్ రాములు, యాదవ్ 14,వార్డ్ మాజి కౌన్సిలర్ పద్మ అయ్యన్న , వనపర్తి జిల్లా మహిళ అధ్యక్షురాలు బీమ ప్రసన్న లక్ష్మి , మున్సిపల్ కో ఆప్షన్ మాజీ సభ్యులు సుజాత శ్రీనివాసులు , తొల్ల బలరాం , మేఘారెడ్డి ,ఆరోగ్య వాకింగ్ సభ్యులు వినాయక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, పొదుపుకు మారుపేరు ఆర్యవైశ్యులు: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి







**జోగులాంబ గద్వాల జిల్లా పట్టణ ఆర్య సంఘం అధ్యక్షునిగా ఆలూరు బిలకంటి రాము**

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5(నమస్తే ఉదయం) గద్వాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా బిలకంటి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం

గద్వాల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలూరు బిలకంటి రాము పట్టణ అధ్యక్షునిగా రెండవసారి ప్రమాణ స్వీకారం నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మేడిశెట్టి బాలస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఆలూరు బిలకంటి రాము మాట్లాడుతూ... గద్వాల పట్టణ ఆర్యవైశ్యులు తనపై నమ్మకంతో రెండోసారి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకోవడంతో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గద్వాల పట్టణ ఆర్యవైశ్య సంఘంతోపాటు , ఆర్యవైశ్య మహిళా మండలి, ఆర్యవైశ్య యువజన సంఘం, కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణకు పొదుపుకు మారుపేరు ఆర్యవైశ్యులని కొనియాడారు. నిబద్ధతతో వ్యాపారం నిర్వహిస్తూ ఒక రకంగా ప్రజలకు చేస్తున్నారని అన్నారు. సేవా దైవ కార్యక్రమాల్లో అన్నదానాల్లో ఆర్యవైశ్యులు ముందుండి వారికి తోచిన విధంగా ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో ప్రత్యేక పాత్ర పోషిస్తూ ప్రజలందరి మన్ననలు పొందడంలో వారికి వారే సాటి అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎన్నికల్లో పాల్గొని ప్రజలకు మరింత సేవలో అందించేందుకు కృషియాలన్నారు. గద్వాల ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చిన ఆదుకునేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వహన్మంతు, జమ్మలమ అలయ చైర్మన్ వెంకట్రాములు, మాజీ ప్రజాప్రతినిధులు, గద్వాల పట్టణ, జిల్లా ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనంలో భక్తుల కోసం

# జలమండలి శుద్ధి నీటి సరఫరా: ఎండి అశోక్ రెడ్డి



మైలార్ దేవుపల్లిలో భక్తులకు నీటి సరఫరా ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీజీఎం రేణుక



చార్మినార్ వద్ద నిమజ్జన భక్తులకు మంచినీటి సరఫరాపై ఏర్పాట్లను పరిశీలిస్తున్న జలమండలి ఈడి మయాంక్ మిట్టల్

## భక్తుల కోసం 123 వాటర్ క్యాంపులు

## 35 లక్షల వాటర్ ప్యాకెట్లు

## అధికారులతో ఎండీ అశోక్ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్

హైదరాబాద్,సెప్టెంబర్05(నమస్తే ఉదయం)వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. గణేష్ నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో ఆయన డైరెక్టర్లు,సీజీఎంలు,జీఎంలతో శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ...వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 123 ప్రత్యేక తాగునీటి శిభిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు నగర వ్యాప్తంగా నిమజ్జనాల కోసం ఏర్పాటు చేసిన 72 బేబీ పాండ్స్ (నీటి కొలనులు) వద్ద నీటి క్యాంపులు సైతం నిర్వహిస్తోందన్నారు. నగరంలో గణేష్ శోభయాత్ర జరిగే దారి వెంట ఆయా ప్రాంతాలతో పాటు ట్యాంక్ బండ్,డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సచివాలయం,పరిసర ప్రాంతాల్లో వాటర్ క్యాంపులు ఉంటాయని పేర్కొన్నారు. అంతే కాకుండా మొత్తం 35లక్షల వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. ఇప్పటికే 3,5,7,9 వ రోజుల్లో నిమజ్జనం కోసం ఓఆర్ఆర్ పరిధిలో ఏర్పాటు చేసిన నీటి కొలనుల వద్ద జలమండలి తాగునీటి శిభిరాలను నిర్వహించింది. ఇవే కాకుండా అవసరమైన చోట్ల డ్రమ్ముల్లోనూ మంచినీరు అందిస్తామన్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నోడల్,రూట్ అధికారుల నియామకంవినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన మంచినీటి శిబిరాల నిర్వహణ,పర్యవేక్షణ,ఇతర సమస్యలు పరిష్కారానికి నోడల్ అధికారుల్ని నియమించినట్లు ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. అంతే కాకుండా ఏరియాకు ఒక రూట్ ఆఫీసర్ ను సైతం నియమించినట్లు పేర్కొన్నారు. అలాగే మంచినీటి శిభిరాల్లో భక్తులకు మంచినీటిని అందించేందుకు 24 గంటలు షిఫ్టులవారీగా సిబ్బందిని అందుబాటులో ఉంచుతారన్నారు. రద్దీని బట్టి కొన్ని ప్రాంతాల్లో 24 గంటలు,మరికొన్ని ప్రాంతాల్లో 48 గంటల పాటు మంచినీటి శిభిరాల నిర్వహణకు ఏర్పాట్లు చేసిందన్నారు. రానున్న 72 గంటలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు క్లోరిన్ లెవెల్స్ పరీక్షించాలన్నారు. భక్తుల రద్దీని బట్టి తాగునీటి వసతి కల్పించడానికి సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. అధికారులు అవసరమైన సమయాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించాలని చెప్పారు. శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో సీవరేజీ ఓవర్ ఫ్లో సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సివర్ జెట్టింగ్ మిషన్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎలాంటి సమస్యలు రాకుండా పోలీసు,జీహెచ్ఎంసీ,హైడ్రా,నిర్వాహణ కమిటీలతో సమన్వయం చేసుకోవాలన్నారు. అటు మిలాద్ ఉన్ నబీ పండగకు ఏర్పాట్లపైనా ఎండీ సమీక్షించారు. నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసే అన్నదాన శిబిరాలకు ఉచితంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిందన్నారు. జలమండలి క్వాలిటీ అస్యూరెన్స్ టీమ్(క్యూఏటీ)లు ఎప్పటికప్పుడు వాటర్ క్యాంపుల్లో మంచినీటి నాణ్యతను పరీక్షించడంతో పాటు క్లోరిన్ లెవల్స్ తగిన మోతాదులో ఉండేలా చూస్తున్నాయి. గణేష్ నిమజ్జన శోభయాత్ర జరిగే అన్ని రూట్లలో ఎటువంటి ఆటంకాలు,ఇబ్బందులు కలగకుండా వాటర్ లీకేజీలు,సివరేజీ ఓవర్‌ఫ్లోలు లేకుండా జలమండలి ముందస్తు నిర్వహణ చర్యలు చేపట్టినట్టు వివరించారు.





భక్తులకు నీటి సరఫరా ఏర్పాట్లపై వివరిస్తున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి



## గురు శిక్షణతో సన్మార్గం: వై శ్రీధర్

### యోగ శిక్షణ కేంద్రంలో ఘనంగా గురు పూజోత్సవం

రాజేంద్రనగర్,సెప్టెంబర్05 (నమస్తే ఉదయం) గురువు లేని విద్య గుడ్డి విద్య అని కే.శ్రీరామ్ రెడ్డి,వై. శ్రీధర్,లు అన్నారు. గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని యోగా గురుజీ మూల్చన్ శర్మ పుట్టినరోజు ప్రతి సంవత్సరము పుట్టినరోజున జరుపుకుంటామన్నారు. 20 సంవత్సరాల నుంచి ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ అగ్రికల్చరల్ రాజేంద్రనగర్లో ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు ఉచితంగా యోగ నేర్పుతూ ఎంతోమంది ఆరోగ్యాలను మెరుగుపరచడం జరిగిందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ గురూజీతో యోగా నేర్చుకుని ఆయన సలహాలతో ఆహార నియమాలను మార్చుకొని ఆరోగ్యం కాపాడుకున్న వారు చాలా మంది ఉన్నారన్నారు. కావున సెప్టెంబర్ 5న ఆయన పుట్టినరోజు గురుదక్షిణ రూపంలో ఎవరికి వారు తోచినంత అది ఇంకా సహాయం చేసి రుణం తీర్చుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో డి.దర్శనం రెడ్డి,సత్యనారాయణరెడ్డి, రాజశేఖర్ రెడ్డి,బాల్ రెడ్డి,సుధీర్ సాహెూ,ఆశిష్,అజిత్ సింగ్,మణిదీప్,వైతృప్తి పటేల్ జి,తదితరులు పాల్గొన్నారు.



## హైడ్రా పేరుతో రూ.50 లక్షల వసూలు

మహేశ్వరం(జల్ పల్లి)సెప్టెంబర్05(నమస్తే ఉదయం) హైడ్రా పేరిట రూ.50 లక్షలు వసూలు చేసిన నరేష్, శ్రీనివాస్,ప్రవీణ్,లపై కేసు నమోదు అయిందని పహాడిషరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి తెలిపారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తుక్కుగూడ మునిసిపాలిటీ మంఖాల్ గ్రామం పరిధిలో ఓకంపెనీ లేఅవుట్ వేయగా సూరం చెరువును ఆక్రమించి, కొత్తకుంటలో మట్టిపోసి బాక్స్ డ్రైన్ నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదు అందింది. హైడ్రా నిర్మాణ సంస్థ విచారణ చేపట్టగా వర్టెక్స్ కంపెనీపై రెండు కేసులు నమోదు చేసింది. తమ భూమిని సైతం సంస్థ ఆక్రమించి రోడ్డు నిర్మించిందని చైతన్యరెడ్డి అనే మహిళ హైడ్రాకు ఫిర్యాదు చేశారు. రోడ్డును తొలగించాలనే ఫిర్యాదుతో ఇరు వర్గాలతో హైడ్రా విచారణ జరుపుతున్న నేపథ్యంలో మాకు హైడ్రా అధికారులు తెలుసని,చైతన్యరెడ్డికి న్యాయం చేస్తామని ఆమె నుండి వీరంతా కలిసి రూ.50 లక్షలు వసూలు చేసినట్లు విచారణలో తేలగా వారిపై హైడ్రా ఏసీపీ తిరుమలేష్ పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కనిపెట్ట గ్రామంలో శ్రీశ్రీశ్రీ కాళికామాత దేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## కాళికామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ప్రజాప్రభుత్వంపై ఉండాలి: ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, సెప్టెంబర్ 5(నమస్తే ఉదయం) శ్రీ కాళికామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై,ప్రజాప్రభుత్వం పై చల్లగా ఉండాలని ఎమ్మెల్యే జిఎంఆర్ ఉన్నారు. శుక్రవారం కొత్తకోట మండలంలోని కనిమెట్ట గ్రామంలో ఎమ్మెల్యే జిఎంఆర్ శ్రీ" శ్రీ" శ్రీ"కాలికమాత ప్రత్యేక పూజలు నిర్వహించి, జాతరలో పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశం లో దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... అమ్మవారి కృపకటాక్షలతో దేవరకద్ర ప్రజలందరూ ఎల్లపుడూ సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ప్రజా ప్రభుత్వంపై అమ్మవారి ఆశీస్సులు చల్లగా ఉండాలనీ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఆరాంఘర్ చౌరస్తాలో లారీ బోల్తా

## ఆరాంఘర్ చౌరస్తాలో పప్పు లోడు లారీ బోల్తా

బుద్వేల్, సెప్టెంబరు 5 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ చౌరస్తాలో శుక్రవారం తెల్లవారు జామున మహారాష్ట్ర నుంచి బేగంబజార్ కు వస్తున్న పప్పు లోడ్ తో ఉన్న లారీ బోల్తా పడింది. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు సకాలంలో స్పందించి క్రేన్ ను రప్పించి లారీని రోడ్డు పై నుంచి పక్కకు తీయి ంచారు.



ఉత్తమ ఉపాధ్యాయులతో వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

## ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన అధ్యాపకులను అభినందించిన జయశంకర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

బుద్వేల్, సెప్టెంబరు 5 ( నమస్తే ఉదయం): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకులను ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య శుక్రవారం అభినందించారు. హైదరాబాద్ నగరంలోని శిల్పకళా వేదికలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. విశ్వవిద్యాలయం నుంచి అవార్డు పొందిన వారిలో డాక్టర్. జె. హేమంత్ కుమార్, డాక్టర్.వై. ప్రవీణ్ కుమార్, డాక్టర్. వి. హేమలత, డాక్టర్. జె .రాజేందర్ డాక్టర్. జె. సాయి ప్రసాద్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం

బుద్వేల్, సెప్టెంబరు 5 (నమస్తే ఉదయం) : శుక్రవారం తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో ఆరాంఘర్ పిల్లర్ నెంబర్ 310 వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనికి చెందిన సన్నీ (22) అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. వినాయకుని నిమజ్జనానికి తీసుకువెళుతున్న సమయంలో రోడ్డు దాటుతుండగా శివరాంపల్లి వైపు నుంచి ఆరాంఘర్ వైపు వెళుతున్న ఓ ఇటుకల లోడ్ తో ఉన్న లారీ సన్నీ ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ సన్నీ ని ఆసుపత్రికి తీసుకువెళ్లగా, చికిత్స పొందుతు మరణిం చాడు. కేసు ను అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సన్నీ

# మార్వాడీలు గో బ్యాక్ మా నినాదం కాదు

### గద్వాల వర్తక సంఘం అధ్యక్షుడు మాస్టర్ శ్రీహరి

### కొనుగోళ్లపై కమిషన్ల వ్యవస్థను అరికట్టాలి... కస్టమర్లకు నాణ్యమైన వస్తువులను విక్రయించాలి...

### కొనుగోలు దారులు స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలి...



గద్వాల జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 05( నమస్తే ఉదయం)జిల్లా కేంద్రంతో పాటు పలు మండల కేంద్రాల్లో వున్న వర్తక వ్యాపారులు విక్రయిస్తున్న వివిధ వస్తువులపై కమీషన్ల కక్కృతిని అరికట్టాలని, కస్టమర్లకు నాణ్యమైన వస్తువులను విక్రయించాలని, కొనుగోలు దారులు స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలనీ గద్వాల వర్తక వ్యాపారుల సంఘం అధ్యక్షుడు మాస్టర్ శ్రీహరి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అక్షయ బ్యాంకెట్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వర్తక వ్యాపారులు మాట్లాడుతూ... మార్వాడీలు గో బ్యాక్ మా నినాదం కాదని, వారిని ఎప్పుడూ కూడ సోదర భావంతో చూశామని వారన్నారు. వేరే రాష్ట్రం నుండి వచ్చి మన ప్రాంతంలో వ్యాపారాలు చేసే వారు రోజు రోజుకు పెరుగుతున్నారని, ఇ ది ఇలాగే కొనసాగితే స్థానిక వ్యాపారులు ఉనికి కోల్పోయే ప్రమాదం వుందన్నారు. కాబట్టి ఇప్పటి వరకు వచ్చినవారు చాలని, వ్యాపారం కోసం ఇకపై మన ప్రాంతానికి కొత్త వారు రాకుండా చూడాలని కోరారు. ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా స్థానిక వ్యాపారులకు ప్రాధాన్యత కల్పించాలని, స్థానికులకు వ్యాపార అవకాశాలు 80 శాతం కల్పించి, ఇతర రాష్ట్రాల వారికి 20 శాతం అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల వ్యాపారులు విస్తృతంగా పెరుగుతున్నారని, ఇది ఇలాగే కొనసాగితే తెలంగాణ ప్రాంత వ్యాపారులు వలసలు వెళ్లే పరిస్థితులు నెలకొంటాయన్నారు. మన నీళ్ళు, నిధులు, నియామకాలు మనకే కావాలని పోరాడి తెచ్చుకున్న మన తెలంగాణలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ యువత ఉపాధి కోసం వివిధ వ్యాపారాలను నెలకొల్పుతున్నారని, ప్రభుత్వం ఇతర రాష్ట్రాల వ్యాపారులను క్రమబద్ధీకరన చేసి స్థానిక యువత వ్యాపారులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. హైదరాబాదు లాంటి పెద్ద నగరాలలో కోటి, అబిడ్స్ , ఉస్మాన్ గంజ్, బేగం బజార్, ట్రూప్ బజార్ లాంటి ప్రాంతాలలో ఇతర రాష్ట్రాల వారి వ్యాపార సంస్థలే ఎక్కువగా ఉన్నాయన్నారు. అదేవిధంగా మన ప్రాంతంలో కూడా ఇతర రాష్ట్రాల వ్యాపారులు రోజు రోజుకు పెరుగుతున్నారని వారు అమ్మే వస్తువులలో నాణ్యమైన మొదటి రకం కంటే నాణ్యత లేని రెండవ రకం వస్తువుకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి తక్కువ రేట్లకు కస్టమర్లకు అంటగడుతున్నారని అన్నారు. దీంతో నాణ్యమైన మొదటి రకం వస్తువులను అమ్మే వ్యాపారులు రెండవ రకం ధరకు ఆ వస్తువును అమ్మలేక పోతున్నామని, మార్కెట్లో రెండవ రకం వస్తువుల విక్రయాలను అరికట్టాలని డిమాండు చేశారు. రెండవ రకం నాణ్యతలేనీ చౌకధర వస్తువుల వల్ల నాణ్యమైన వస్తువులను అమ్మే మాకు, రెండవ రకం కొనుగోలు చేసే కస్టమర్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందనీ తెలిపారు. సంపాదనే ధ్యేయం కాకుండా కస్టమర్ల అవసరాలను, వారి శ్రేయస్సును కూడా చూడాల్సిన బాధ్యత వ్యాపారులకు ఉండాలని వారన్నారు. పది సంవత్సరాల క్రితం కమీషన్ల సంస్కృతి లేదని, ఇతర రాష్ట్రాల వ్యాపారులు వచ్చినప్పటి నుండి కమీషన్ల సంస్కృతి నెలకొందని, ఈ కల్తీ వ్యాపారంలో జరుగుతున్న కమీషన్ల సంస్కృతిని అరికట్టి స్థానిక వ్యాపారులకు, కస్టమర్లకు మేలు చేకూరేలా అధికారులు, రాజకీయ నాయకులు, స్థానికులు అందరూ సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి వి.శ్రీనివాసులు ఆచారి, ఉపాధ్యక్షులు చల్లా శ్రీధర్, సహాయ కార్యదర్శి విష్ణు ఆచారి, సభ్యులు మధు తదితరులు పాల్గొన్నారు.

# లక్షల్లో పలుకుతున్న కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయ వినాయకుని లడ్డు

బుద్వేల్, సెప్టెంబరు 5 (నమస్తే ఉదయం) : కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయంలో ప్రతిష్ఠించిన వినాయకుని లడ్డు కు బలే డిమాండ్ ఉంటుంది. ఇక్కడ లడ్డు తీసుకున్న వారికి అంతా మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. తమ వ్యాపారాలు, కుటుంబం బాగుంటుందని లడ్డు వేలం పాటలో పాల్గొని లక్షలు పలికినా. వినాయకుని లడ్డును తీసుకుంటున్నామని భక్తులు చెబుతున్నారు. గత ఐదు సంవత్సరాలుగా కాటేదాన్ బంగారు మైసమ్మ అమ్మవారి దేవాలయం ఆవరణలో ప్రతిష్ఠించిన గణనాధుల చేతిలో పెట్టి పూజలు చేసిన లడ్డును తీసుకున్న వారిలో 2021లో ఆలయ కమిటీ కార్యదర్శిగా ఉన్న బి. గట్టయ్య రూ. 1.70, 000లకు, 2022 లో సంకూరి జయప్రకాశ్ రూ.1,80,000 లకు, 2023లో బి.గట్టయ్య రూ.2,16,000లకు, 2024లో రూ. 2,01,600 లకు సంకూరి జయప్రకాశ్. 2025 లో సంకూరి జయప్రకాశ్ రూ.2.25,000లకు వినాయకుని లడ్డులను వేలు పాట ద్వారా తీసుకున్నారు.

**తమకు బాగా జరుగుతుందనే.**

బంగారు మైసమ్మ దేవాలయం ఆవరణలో ప్రతిష్ఠించిన వినాయకుని లడ్డు తీసుకుంటే తమ కుటుంబాలకు, వ్యాపారాలకు బాగుంటుందనే ఉద్దేశ్యంతో లడ్డు లను తీసుకుంటున్నామని భక్తులు బి.గట్టయ్య, సంకూరి జయప్రకాశ్ లు తెలిపారు. అందుకే వినాయకుని లడ్డు వేలం



2023 లో గణేష్ నగర్ బంగారు మైసమ్మ దేవాలయం వినాయకుని లడ్డు ను వేలం పాటలో తీసుకున్న బొల్లి గట్టయ్య. చిత్రం లో ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



గురువారం గణేష్ నగర్ బంగారు మైసమ్మ దేవాలయం వినాయకుని లడ్డు ను వేలం పాటలో తీసుకున్న సంకూరి జయప్రకాష్. చిత్రంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

పాటలో లక్షలు పలికినా, తీసుకుంటున్నామన్నారు. లడ్డును తమ వ్యవసాయ క్షేత్రాలలో, ఇంటి ఆవరణలో చల్లుతామని, స్నేహితులకు, బందువులకు పంచిపెడతామని తెలిపారు. లడ్డు తీసుకున్న తర్వాత తమ వ్యాపారాలు అభివృద్ధి చెందాయని అన్నారు.

**వేలం పాట డబ్బులను ఆలయ అభివృద్ధి కోసం ఖర్చు చేస్తాం : దేవాలయ కమిటీ సభ్యులు**

వేలం పాట ద్వారా వచ్చిన డబ్బుతో బంగారు మైసమ్మ దేవాలయ అభివృద్ధి చేస్తామని దేవాలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. సంవత్సరం పొడవునా జరిగే పూజా కార్యక్రమాలకు, వినాయక ఉత్సవాల నిర్వహణకు ఈ డబ్బులను ఖర్చు చేస్తామన్నారు. గత సంవత్సరం దేవాలయ గౌరవ చైర్మన్ గా ఉన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సూచన మేరకు అమ్మవారికి ఐదు తులాల బంగారు అభరణాలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు.



టీఎన్జీవో ఏపీజే అబ్దుల్ కలాం అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుడి వద్ద భక్తులు

## కాటేదాన్ టీఎన్జీవో కాలనీలో లక్ష 40 వేలు పలికిన గణేష్ లడ్డు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 5(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ టిఎన్జీవో కాలనీ పార్కు వద్ద నెలకొల్పిన విగ్నేశ్వరుడి లడ్డు ఒక లక్ష 40 వేల రూపాయలు పలికింది. ఏపీజే అబ్దుల్ కలాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని లడ్డును కోకాపేట్ కు చెందిన వి ప్రవీణ్ రెడ్డి వేలంపాటలో కైవసం చేసుకున్నాడు. ప్రవీణ్ రెడ్డి ఈ లడ్డును కైవసం చేసుకోవడం ఇది మూడోసారి. తాను గణేష్ లడ్డూను వేలంపాటలో తీసుకోవడం వల్ల తన అభివృద్ధికి భగవంతుడు ఆశీస్సులు అందించారన్నారు.




మండపం వద్ద వేలం పాటలో లడ్డు దక్కించుకున్న చేసుకున్న ప్రవీణ్ రెడ్డి




## వినాయకుల లడ్డూలకు బలే డిమాండ్

**బుద్వేల్, సెప్టెంబరు 5(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్‌లో వినాయక లడ్డూలకు బలే డిమాండ్ పలికింది హైదర్ గూడ ప్రణవ భక్త సమాజం వినాయకుని లడ్డు ను కోలన్ జైపాల్ రెడ్డి రూ. 3,01,000 లకు వేలంపాటలో తీసుకున్నారు.**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ వినాయక లడ్డును రూ.1.73 లక్షలకు సులిగె మణికంఠ సొంతం చేసుకున్నారు.



## బండ్లగూడ ఎస్ఆర్ అపార్ట్‌మెంట్లో రూ.2,09,116 పలికిన గణేష్ లడ్డు

రాజేంద్రనగర్,సెప్టెంబర్05: బండ్లగూడ ఎస్ఆర్ అపార్ట్ మెంట్,లో విద్యారన్య పాఠశాలలకు ఎదురుగా ఉన్న సఫైర్,ఎంరాల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిర్వహించిన లడ్డు వేలం ఆకట్టుకుంది.ఈ వేలంలో ఐరా కేఫ్ అధినేత నవ్య రూ.2,09, 116 లకు లడ్డూను వేలం పాటలో పోటీపడి దక్కించుకున్నారు.వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఈ వేలం నిర్వహిస్తారు.ఈసారి వేలంలో ఐరా కేఫ్ అధినేత నవ్య అత్యధిక ధర వెచ్చించి లడ్డూను సొంతం చేసుకున్నారు.వేలంలో వచ్చిన మొత్తాన్ని సఫైర్,ఎంరాల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ భవిష్యత్ కార్యక్రమాలకు,సేవా కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు తెలిపారు.లడ్డు వేలం ఈ వేడుకలకే హైలైట్ గా నిలిచింది.ఐరా కేఫ్ అధినేత నవ్య,ను పలువురు అభినందనలు తెలిపారు.





బాలాపూర్ గణనాథుడిని దర్శించుకున్న రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## శ్రీ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

రాజేంద్రనగర్,సెప్టెంబర్05(నమస్తే ఉదయం) గణనాధుని కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు బాలాపూర్ విఘ్నేశ్వరుడు ప్రత్యేక పూజ,హారతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా మహా విఘ్నేశ్వరుడికి హారతి ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విఘ్నేశ్వరుడి కృప కటాక్షలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ ఎంతో భక్తి శ్రద్ధల తో లంబోదరుడు తమ పూజలను నిర్వహిస్తున్నారన్నారు.తెలంగాణవ్యాప్తంగా లడ్డు అంటే బాలాపూర్ అంటే లడ్డు అనే విధంగా ప్రఖ్యాతిగాంచిన బాలాపూర్ గణనాథుడు స్వామి వారి చల్లని ఆశీస్సులతో దీవెనలతో దేశం శాంతి,సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించారు.పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.ప్రజలందరూ అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ,డివిజన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వేలంలో లడ్డు ప్రవేశం చేసుకున్న రవీందర్ గౌడ్

## లక్ష 10వేలు శాతంరాయి గణేష్ లడ్డు

**వేలంలో లడ్డు కైవసం చేసుకున్న రవీందర్ గౌడ్**

శంషాబాద్, సెప్టెంబర్ 5(నమస్తే ఉదయం) శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శాతం రాయి లో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి.శాతం రాయ్ లో శ్రీ సాయి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ గణనాథుడి లడ్డు ను పాతబస్తీ మహరాజ్ గంజ్ ప్రాంతానికి చెందిన సంఘ సేవకులు రవీందర్ గౌడ్ వేలం పాటలో కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమం లో పీసీసీ ఎస్సీ సెల్ నాయకులు జల్లపల్లి నరేందర్,యూత్ ప్రెసిడెంట్ పి.రాజు,గ్రామ పెద్దలు పై.యాదయ్య, మాజీ కాన్సిలర్ సునీత,మాజీ ఉప సర్పంచ్ బి.మల్లేష్,బి. సురేందర్ పాల్గొన్నారు.

## గగన్ పహాడ్ గణేష్ వద్ద కార్తీక్ రెడ్డి పూజలు


గగన్ పహాడ్ శ్రీ శివ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు . ఈ పూజలలో బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మైలార్దేవపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు. వారికి ఆహ్వానం పలికిన బీజేపీ నాయకులు శీలం తిరుపతి రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్, నోముల రాము యాదవ్, అక్కెం రాఘవేందర్ యాదవ్, సూరెడ్డి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 17న శాంతినగర్‌లో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాలు

**సెప్టెంబరు 17న రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించాలి**

రాజేంద్రనగర్, సెప్టెంబరు 5 (నమస్తే ఉదయం): రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన కాటేదాన్ శాంతినగర్ లోని శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయం వ్యవస్థాపకులు, రాచులూరు గ్రామ మాజీ సర్పంచ్ పులిగిళ్ల శ్రీనివాసచారి, యజ్ఞ మహోత్సవ కమిటీ అధ్యక్షులు వడ్ల అంజనేయులు చారిలు కమిటీ సభ్యులతో కలసి వివరాలు వెల్లడించారు. 2013లో శాంతినగర్ లో రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయాన్ని నిర్మించడం జరిగిందని. ఆ నాటి నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాలు ఘనం బిగా నిర్వహిస్తున్నామన్నారు. కాటేదాన్ పారిశ్రామిక వాడలో దేశం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు ఉన్నారని, వారు విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తారన్నారు. హింధు దర్మం ప్రకారం ఏ పని మొదలు పెట్టిన ముందుగా విశ్వకర్మ భగవానునికి పూజలు చేసి మొదలు పెడితే అంత శుభం జరుగుతుందని నమ్మకం అన్నారు. శాంతినగర్ లోని విశ్వకర్మ భగవానుని దేవాలయంలో విశ్వకర్మ భగవానుడు, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామీ, శివాలయం, ఆంజనేయ స్వామీ దేవాలయం, నవగ్రహాలు, శివాలయ గోశాల లు ఉన్నాయన్నారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాలతో పాటు శ్రీరామ నవమి, బసవేశ్వర పూజలు పెద్ద ఎత్తున చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 17న జరిగే విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాలకు మూడు నుం చి నాలుగు వేల మంది హాజరయ్యే అవకాశం ఉందన్నారు. వారందరికి బోజన వసతి ని కల్పించడం జరుగుతుందన్నారు.



విశ్వ కర్మ భగవానుడు



శాంతి నగర్ లోని శ్రీ విరాట్ విశ్వ కర్మ భగవానుని దేవాలయం



విశ్వ కర్మ యజ్ఞ మహోత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న పులిగిళ్ళ శ్రీనివాస్ చారి, తదితరులు

కేంద్రం మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించాలి:

సెప్టెంబర్ 17న ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌశల్ పథకానికి శ్రీకారం చుట్టి కేంద్ర ప్రభుత్వ సంస్థలకు సెలవు ప్రకటించారని, ఆ విదంగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా సెలవు ప్రకటించాలని కమిటీ సభ్యులు కోరారు. విశ్వకర్మ యజ మహోత్సవాలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ తో పాటు మంత్రులు, మాజీ స్పీకర్, శాసనమండలి చైర్మన్, కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మారోజు నరేంద్ర చారి, పులిగిళ్ల జ్ఞానేశ్వరచారి, కాసోజు మాధవాచారి, రాంపల్లి రవీంద్రచారి, సీహెచ్ జగన్మోహన్ చారి, పులిగిళ్ల రమేశ్ చారి, డాక్టర్ వెంకటస్వామి చారి, ఏపీ చారి, నారోజు రాజేంద్ర చారి, కార్యనిర్వాహక అధ్యక్షుడు వైనోజు మహేశ్ చారి, యజ్ఞ మహోత్సవ కమిటీ ఉ పాధ్యక్షుడు పసునూరి చండీశ్వర్, అంతారం క్రిష్ణాచారి, గౌరోజు శ్రీదర్ చారి, ప్రధాన కార్యదర్శి సీహెచ్ దిలిప్ చారి, కోశాధికారి కాసోజు సంతోష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733